గ్రేటర్ @ 37.6 డిగ్రీలు

సిటీబ్యూరో, మార్చి 27 (నమస్తే తెలంగాణ): గ్రేటర్‌లో ఎండలు దంచికొడుతున్నాయి. సాధారణ స్థాయి దాటి ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో ఉక్కపోత ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. బుధవారం ఉదయం నుంచి రాత్రి వరకు నగరంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 37.6డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రతలు 24.2 డిగ్రీలు, గాలిలో తేమ 29 శాతంగా నమోదైనట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు.

यूनियन बैंक ऑफ इंडिया | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

12491-EC నగర్ చర్లపల్లి శాఖ
ప్లాట్ నెం. 29, EC నగర్ ఫేజ్-II దగ్గర, IDA చర్లపల్లి, హైదరాబాద్-500 051. ఫోన్ నం. సెల్: 83568 12491

SARFAESI చట్టం, 2002 క్రింద ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

M/s. Essen ఇంజినీర్స్ (రుణగ్రహీత), ప్రాతినిధ్యం వహించు దాని ప్రొప్రయిటర్: శ్రీ వి.నాగేశ్వరరావు, ప్లాట్ నెం. 159E, ఫేజ్-2, IDA-చర్లపల్లి, హైదరాబాద్-500 051, **2) వల్లూరు నాగేశ్వరరావు (ప్రొప్రయిటర్)** 1-7-172/2/11, F-11, క్రియేటివ్ ఎన్‌క్లేవ్, కమలా నగర్, ECIL-500 062, **హామీదారు: వి. శేషారత్నం, భర్త: నాగేశ్వరరావు**, ప్లాట్ నెం. 68, ఫేజ్-1, సాకేత్, కాప్రా, హైదరాబాద్-500 062 (రుణగ్రహీతలు) నుండి సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చర్లపల్లి శాఖ**కు బకాయి కాంట్రాక్చువల్ రేట్ వంతున వడ్డీతోసహా 29-02-2024 నాటికి **రూ. 21,50,694.50** (ఇరవై ఒక్క లక్షల యాభై వేల ఆరు వందల తొంభై నాలుగు రూపాయల యాభై పైసలు మాత్రమే) రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టబడిన/చార్జ్ చేయబడిన, **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చర్లపల్లి శాఖ** (సెక్యూర్డ్ క్రెడిటార్) యొక్క అధీకృత అధికారిచే **స్వాధీనం** చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికన **16-04-2024**న విక్రయించబడుతుందని ముఖ్యంగా రుణగ్రహీత/లు మరియు హామీదారులకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది. వేలం కొరకు ఆస్తుల వివరణ, రిజర్వు ధర, బయానా, వేలం తేది మరియు సమయం, బిడ్ మొత్తం వివరాలు దిగువ ఇవ్వబడినవి:

స్థిరాస్తి వివరణ: రంగారెడ్డి జిల్లా, కీసర మండలం, కాప్రా మున్సిపాలిటీ పరిధిలో కమలా నగర్, క్రియేటివ్ ఎన్‌క్లేవ్ వద్దగల 536.1/2 చ.గజాల మొత్తంలో 35.00 చ.గజాల విస్తీర్ణపు భూమి అవిభాజ్య వాటాతోసహా 550.00 చ.అడుగుల ప్లింత్ ఏరియాతో సర్వే నెం. 315లో ప్లాట్ నెం. 20-Dపై మున్సిపల్ నెం. 7-172/5/11 కలిగిన మూడవ అంతస్తులో నెం.11 కలిగిన నివాస ఫ్లాట్ యావత్తూ మరియు **సరిహద్దులు:** ఉత్తరం: 30'-0'' వెడల్పు రోడ్, దక్షిణం: ప్లాట్ నెం. D-11, తూర్పు: మెయిన్ రోడ్, పడమర: ప్లాట్ నెం. D-19.

రిజర్వు ధర : రూ.16,53,000.00 బయానా : రూ.1,65,300.00

ఇ-వేలం తేది మరియు సమయం: 16-04-2024న మ. 12.00 గం. నుండి సా. 5.00 గం. మధ్య
(10 నిమిషాల అపరిమిత ఆటో ఎక్స్‌టెన్షన్స్‌తో) ఇ-వేలం వెబ్‌సైట్:www.mstcecommerce.com

పై ఆస్తుల తనిఖీ కొరకు తేది & సమయం: 04-04-2024న మ. 2.00 గం. నుండి సా. 5.00 గం. మధ్య
ఆస్తుల తనిఖీ కొరకు సంప్రదించు వివరాలు : 9703344271 & శ్రీ విజయ్ కుమార్
బయానా మొత్తం దాఖలుకు చివరి తేది:ఇ-వేలం ప్రారంభం రోజున లేదా ఆలోగా
అమ్మకం సవివరమైన నియమ నిబంధనల కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ అనగా **www.unionbankofindia.co.in** లేదా సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ **www.mstcecommerce.com**లో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయండి. కాగోరు బిడ్డర్లు సవివరమైన నియమ నిబంధనల కాపీని పైన తెలిపిన చిరునామాలో అధీకృత అధికారి నుండి తీసుకొనవచ్చును.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/రూల్ 9(1) క్రింద చట్టబద్ధ 15 రోజుల అమ్మకం ప్రకటన

పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించుట గురించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/రూల్ 9(1) క్రింద నోటీసుగా కూడా దీనిని పరిగణించవలెను.

తేది: 26-03-2024
ప్రదేశం: హైదరాబాద్
సం/-చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

గ్రేటర్‌లో విస్తృత తనిఖీలు

రూ.2.75 కోట్లు పట్టివేత

సిటీబ్యూరో, మార్చి 27 (నమస్తే తెలంగాణ): ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత వివిధ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాలు తనిఖీలు నిర్వహించి.. ఇప్పటి వరకు రూ.2.75 కోట్ల నగదు పట్టుకున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రాస్ తెలిపారు. అంతేగాక.. రూ.37.05 లక్షల విలువైన వస్తువులు, 1386.28 లీటర్ల మద్యం కూడా సీజ్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి చెప్పారు. మంగళవారం ఉదయం 6 గంటల నుంచి బుధవారం ఉదయం ఆరు గంటల వరకు నిర్వహించిన తనిఖీల్లో రూ.16.19 లక్షల నగదుతో పాటు రూ.1.81 లక్షల విలువైన వస్తువులు, 49.37 లీటర్ల మద్యం సీజ్ చేశారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు రూ.69 వేలు, పోలీస్ అధికారులు రూ.15.50 లక్షలు, రూ.1.81 లక్షల విలువైన ఇతర వస్తువులను సీజ్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. 13 మందిపై ప్రొహిబిషన్ కేసులు నమోదు చేసి, 13 మందిని అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. 124 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్లు రొనాల్డ్‌రాస్ తెలిపారు.

ఎస్‌ఆర్ నగర్‌లో రూ.13 లక్షలు..

వెంగళరావునగర్: ఎస్‌ఆర్‌నగర్‌లోని ఎస్‌బీఐ క్యాష్ డిపాజిట్ మిషన్ నుంచి పెద్ద మొత్తంలో నగదు జమ చేస్తుండటాన్ని గుర్తించిన పోలీసులు.. ముగ్గురిని అరెస్ట్ చేయడంతోపాటు రూ.13 లక్షల హవాలా నగదును స్వాధీనం చేసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ రెడ్డి వివరాల ప్రకారం.. బంజారాహిల్స్ జహీరానగర్‌కు చెందిన ఎం. షాదిల్ (21) ఎస్‌ఆర్‌నగర్‌లోని ఎస్‌బీఐ క్యాష్ డిపాజిట్ మిషన్‌లో నగదు డిపాజిట్ చేస్తుండగా.. గుర్తించిన బ్యాంకు సిబ్బంది పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసులు షాదిల్‌ను అదుపులోకి తీసుకొని రూ.1.30 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. షాదిల్ ఇచ్చిన సమాచారంతో జహీరానగర్‌లో ఉంటున్న షిజాస్(25), ఫజల్(25)ను అరెస్టు చేశారు. ముగ్గురి నుంచి రూ.13 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. కాగా, మూడు నెలల్లో షాదిల్ పట్టుబడటం ఇది రెండోసారి అని పోలీసులు తెలిపారు.

ఫొటో జర్నలిస్టుల నిరసన

ఫొటో జర్నలిస్టులపై ఢిల్లీ పోలీసుల దాడులను ఖండిస్తూ బషీర్‌బాగ్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న తెలంగాణ స్టేట్ ఫొటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ ప్రతినిధులు

సిటీబ్యూరో, మార్చి 27 (నమస్తే తెలంగాణ): ఫొటో జర్నలిస్టులపై చేసిన దాడులు.. పత్రికా స్వేచ్ఛను కాలరాసినట్లేనని తెలంగాణ స్టేట్ ఫొటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అనుమళ్ల గంగాధర్, ప్రధాన కార్యదర్శి కె.నరహరి పేర్కొన్నారు. ఢిల్లీలో పోలీసులు చేసిన దాడులను నిరసిస్తూ బుధవారం నగరంలోని బషీర్‌బాగ్‌లో ఆందోళన నిర్వహించారు. దాడులకు పాల్పడిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజకీయ నిరసనలను కవర్ చేయడం జర్నలిస్టులు, ఫొటో జర్నలిస్టుల పని అని, ఇదే క్రమంలో ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ అరెస్టుకు వ్యతిరేకంగా ఆమ్ ఆద్మీ పార్టీ కార్యకర్తలు చేస్తున్న నిరసనను కవర్ చేస్తున్న ఫొటో జర్నలిస్టులపై ఢిల్లీ పోలీసులు దాడి చేయడం అమానుషమని.. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. జర్నలిస్టులపై దాడులు మానుకోవాలని, గాయపడిన ఫొటో జర్నలిస్టులకు న్యాయం చేయాలని ఫొటో జర్నలిస్టులు నినాదాలు చేశారు. ఈ నిరసన ప్రదర్శనలో సంఘం కోశాధికారి కె.అనిల్‌కుమార్, కార్యవర్గ సభ్యులు నక్కా శ్రీనివాస్, ఎం.డీ. అలీముద్దీన్, ప్రతినిధులు జి.బాలస్వామి, సయ్యద్ మజార్, జనార్దన్ రెడ్డి, రామకృష్ణ, పిప్పళ్ల వెంకటేశ్, సురేశ్ రెడ్డి, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

ఈతకెళ్లి.. నీట మునిగి మృతి

కందుకూరు. మార్చి 27 : మద్యం మత్తులో ఓ వ్యక్తి నీట మునిగి మృతి చెందాడు. కందుకూరు ఇన్‌స్పెక్టర్ ఎండీ మక్బూల్ జానీ కథనం ప్రకారం.. హైదరాబాద్‌లోని మలక్‌పేట ప్రాంతానికి చెందిన దుర్గారావు (54) కూలీ. మండల పరిధిలోని లేమూరు గ్రామంలో ఉన్న ఓ ఫామ్‌హౌజ్‌లో పనులను పూర్తి చేసుకున్న అనంతరం.. ఫామ్ హౌజ్ కాంట్రాక్టర్ విందు ఏర్పాటు చేశాడు. దుర్గారావు ఆ విందులో పాల్గొని అతిగా మద్యం తాగాడు. ఆ మత్తులోనే అతడు అక్కడే ఉన్న బావిలోకి ఈతకు వెళ్లి.. నీట మునిగి మృతి చెందాడు. దుర్గారావు బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో ఎస్ఐ శ్రావణ్‌కుమార్ కేసు నమోదు చేసుకొని.. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు.

వివరాలన్నీ నింపి.. రూ.50 వేలు పోగొట్టుకొని..

బంజారాహిల్స్, మార్చి 27: ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసిన కార్డ్ లెస్ మైక్‌లను వాపస్ చేసే క్రమంలో ఒకరిని బురిడీ కొట్టించి రూ.50 వేలు నగదు కాజేశారు. ఈ ఘటన బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. బంజారాహిల్స్ రోడ్ నం.2లోని ఇందిరానగర్‌కు చెందిన సీహెచ్.శేఖర్ అమెజాన్‌లో కార్డ్ లెస్ మైక్‌లు ఆర్డర్ చేశాడు. అయితే, అవి సరిగా పని చేయకపోవడంతో రిటర్న్ చేయాలని భావించాడు. ఆన్‌లైన్‌లో అమెజాన్ కస్టమర్ కేర్ నంబర్ కోసం వెతుకగా.. ఓ వ్యక్తి వాట్సాప్ మెసేజ్ చేసి.. తాను పంపే లింక్‌లో వివరాలు నమోదు చేయాలని సూచించాడు. వెంటనే శేఖర్ ఆ లింక్‌లో వివరాలన్నీ నమోదు చేయగా.. అతడి బ్యాంక్ అకౌంట్ నుంచి రూ.50 వేల మాయమయ్యాయి. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

డ్రగ్స్ కేసు.. పోలీసు కస్టడీకి ఓక్రా

గచ్చిబౌలి రాడిసన్ కేసులో ఫైజల్ నిందితుడు

నాంపల్లి కోర్టులు, మార్చి 27 (నమస్తే తెలంగాణ): డ్రగ్స్ సరఫరా చేస్తున్న ప్రధాన సూత్రధారి నైజీరియా దేశానికి చెందిన ఆంటోనియో ఓబింటా అలియాస్ ఓక్రాను నాలుగు రోజుల పోలీసు కస్టడీకి కోర్టు అనుమతించింది. అతడిని విచారించేందుకు 7 రోజుల కస్టడీ కోరుతూ.. పంజాగుట్ట పోలీసులు దాఖలు చేసిన పిటిషన్‌పై వాదనలు ముగిసిన అనంతరం మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ జడ్జి ప్రేమావతి నాలుగు రోజుల కస్టడీకి అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పంజాగుట్ట పోలీసులు బుధవారం ఓక్రాను జైలు నుంచి తమ కార్యాలయానికి తరలించారు. గచ్చిబౌలి రాడిసన్ హోటల్ డ్రగ్స్ కేసులో మహ్మద్ ఉస్మాన్ అలియాస్ ఫైజల్ నిందితుడిగా ఉన్నాడు. ఫైజల్‌ను గోవాలోని కొల్వాలే జైలులోనే విచారించేందుకు ఒక్కరోజు కస్టడీకి అనుమతిస్తూ కోర్టు ఆదేశించింది. రాడిసన్ హోటల్‌లో డ్రగ్స్ పార్టీకి కొకైన్ సరఫరా చేసిన ముషీరాబాద్‌కు చెందిన సయ్యద్ అబ్దుల్ రహమాన్‌కు, ఫైజల్‌కు సంబంధం ఉన్నట్లు పోలీసుల దర్యాప్తులో బయటపడింది. గచ్చిబౌలి పోలీసులు ఫైజల్ పేరును ఎఫ్ఐఆర్‌లో చేర్చారు. గోవాలోని కొల్వాలే జైలులో విచారణ ఖైదీగా కొనసాగుతున్న ఫైజల్‌ను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులు విచారించే అవకాశం ఉన్నది. రాడిసన్ డ్రగ్స్ పార్టీ, పంజాగుట్ట డ్రగ్స్ కేసుల్లో పోలీసులు అతడిని నిందితుడిగా నమోదు చేశారు. ఈ కేసులో స్టాన్లీ, కొరియర్ సంస్థ నడుపుతున్న సౌరబ్, బాబా, విశాల్‌ను అరెస్టు చేశారు. ప్రస్తుతం వీరందరూ చంచల్‌గూడ జైలులో ఉన్నారు.

బండ్లగూడ ఇన్‌స్పెక్టర్ సహా..

ఎస్సై, కానిస్టేబుల్ సస్పెండ్

ఉత్తర్వులు జారీ చేసిన నగర పోలీసు కమిషనర్..

ఓ కేసు విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో వేటు

చాంద్రాయణగుట్ట, మార్చి 27: సీఆర్‌పీఎఫ్ మహిళా కానిస్టేబుల్ ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ చేపట్టిన నగర పోలీసు కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి నివేదిక ఆధారంగా బుధవారం బండ్లగూడ పీఎస్ ఇన్‌స్పెక్టర్ మహ్మద్ షాకీర్ అలీ, ఎస్సై వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ రమేశ్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి.. చాంద్రాయణగుట్ట సీఆర్‌పీఎఫ్ క్యాంపస్‌కు చెందిన రిటైర్డ్ జవాన్ ముఖలింగం ప్రస్తుతం ఫలక్‌నుమా ఎస్‌పీవోగా విధులు నిర్వర్తిస్తున్నాడు. అతడి కారు ముందు మద్యం మత్తులో ఉన్న నలుగురు సీఆర్‌పీఎఫ్ జవాన్లు మూత్ర విసర్జన చేసే ప్రయత్నం చేశారు. గమనించిన ముఖలింగం తన కారు ముందు మూత్ర విసర్జన చేయవద్దని మందలించాడు. మాకే అడ్డు చెబుతావా.. అంటూ జవాన్లు ముఖలింగంపై దాడి చేశారు. దెబ్బలకు అతడు కేకలు వేయడంతో ఇంట్లో ఉన్న ముఖలింగం భార్య (మహిళా కానిస్టేబుల్) బయటకు వచ్చి, భర్తపై జరుగుతున్న దాడిని అడ్డుకునే ప్రయత్నం చేసింది. ఆ జవాన్లు ఆమె పైకూడా దాడి చేశారు. దీంతో భార్యాభర్తలిద్దరూ జనవరి నెలలో బండ్లగూడ పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేశారు. దర్యాప్తు చేపట్టిన ఇన్‌స్పెక్టర్ మహ్మద్ షాకీర్ అలీ, ఎస్సై వెంకటేశ్వర్లు నిందితులకు 41ఏ సెక్షన్ కింద నోటీసులు ఇచ్చారు. అయితే, కేసు నమోదు చేసి చాలా రోజులు అవుతున్నప్పటికీ నిందితులపై చర్యలు తీసుకోలేదని.. న్యాయం చేయాలని కోరుతూ బాధితులు పలుమార్లు స్టేషన్‌కు వెళ్లి పోలీసులకు విజ్ఞప్తి చేశారు. పోలీసులు సరైన సమాధానం చెప్పకపోవడంతోపాటు బాధితులతో ఇష్టమొచ్చినట్టు మాట్లాడారు. ఇన్‌స్పెక్టర్ మహ్మద్ షాకీర్ అలీ, ఎస్సై వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ రమేశ్ మాట్లాడిన మాటలను బాధితులు రికార్డు చేసి, సీపీ శ్రీనివాస్‌రెడ్డిని కలిశారు. బాధితులు రికార్డ్ చేసిన వాయిస్‌ను విన్న సీపీ విచారణ చేపట్టి.. ముగ్గురిని సస్పెండ్ చేశారు.

దోపిడీ దొంగలు అరెస్ట్

సిటీబ్యూరో, మార్చి 27 (నమస్తే తెలంగాణ): దోపిడీ, దొంగతనాలు, చైన్‌స్నాచింగ్‌లకు పాల్పడుతూ తప్పించుకు తిరుగుతున్న ఒక ఘరానా పాత నేరస్తుడితో పాటు మరో ముగ్గురు నిందితులను నగర టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల వద్ద నుంచి సెల్‌ఫోన్లు, నగదు, ద్విచక్రవాహనం, బంగారు చెవికమ్మలను స్వాధీనం చేసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ డీసీపీ రష్మీ పెరుమాళ్ కథనం ప్రకారం.. బాలానగర్‌కు చెందిన దూడని సాగర్ సింగ్ దోపిడీ, దొంగతనాలు, చైన్ స్నాచింగ్‌లకు పాల్పడుతూ పలు మార్లు జైలు శిక్ష అనుభవించారు. ఇప్పటి వరకు హైదరాబాద్, సైబరాబాద్ పరిధిలో 16 కేసుల్లో నిందితుడిగా ఉండటంతో బాలానగర్ పోలీసులు పీడీ చట్టం కూడా ప్రయోగించారు. జైలు నుంచి విడుదలైన తరువాత అతడు ప్రస్తుతం రాంకోఠిలోని ఒక ఫైనాన్స్ కంపెనీలో బైక్ రికవరీ ఏజెంట్‌గా పనిచేస్తున్నాడు. అతడు తన స్నేహితులైన సల్మాన్‌ఖాన్, నవీన్‌కుమార్‌తో కలిసి ఈ నెల 24న పంజాగుట్ట, ఎల్లారెడ్డిగూడలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఓ మహిళ చేతిలో ఉన్న బ్యాగ్ లాక్కెల్లారు. ఈ ఘటనలో బాధితురాలు వాహనం పైనుంచి కిందపడటంతో గాయాలయ్యాయి. కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. సీసీ కెమెరాల ఆధారంగా నిందితుడిని గుర్తించారు. స్నాచింగ్‌కు పాల్పడిన ముగ్గురు నిందితులను అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు.

బైక్ దొంగల అరెస్టు

18 బైకులు, 3 సెల్‌ఫోన్లు స్వాధీనం

వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ కృష్ణయ్య

మన్సూరాబాద్, మార్చి 27: పార్కింగ్ చేసిన 18 పల్సర్ బైకులను అపహరించిన కేసులో ఓ పాత నేరస్తుడితో పాటు అతడికి సహకరించిన మరో వ్యక్తిని ఎల్బీనగర్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి రూ. 18 లక్షల విలువైన 18 పల్సర్ బైకులు, 3 సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎల్బీనగర్‌లోని ఏసీపీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ ఏ. కృష్ణయ్య వివరాలను వెల్లడించారు. మూసారాంబాగ్ నివాసి భరత్‌కుమార్ (28) కారు డ్రైవర్. అతడు జల్సాలకు అలవాటు పడి, డబ్బు కోసం దొంగతనాలు మొదలుపెట్టాడు. గతంలో పలు కేసుల్లో జైలుకు కూడా వెళ్లి వచ్చాడు. జైలు నుంచి వచ్చిన తర్వాత అతడు తన మకాంను మూసారాంబాగ్‌కు మార్చాడు. నగరంలోని పలు కాలనీల్లో తిరుగుతూ పార్కింగ్ చేసిన ఖరీదైన పల్సర్ బైకులను దొంగతనం చేయడం మొదలుపెట్టాడు. కొద్ది కాలంలోనే 18 పల్సర్ బైకులను దొంగలించాడు. ఇందులో ఐదు బైకులను సంగారెడ్డి జిల్లాకు చెందిన చిన్నయ్య అలియాస్ కిట్టు (22)కు విక్రయించాడు. ఎల్బీనగర్ అపహరణకు గురైన పల్సర్ బైకు యజమాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎల్బీనగర్ పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. సీసీటీవీ కెమెరాల్లో లభించిన పుటేజీతో పాటు ఇతర మార్గాల ద్వారా సేకరించిన ఆధారాలతో నిందితుడిని గుర్తించారు. ఎల్బీనగర్‌లోని డీవీఎం కళాశాల సమీపంలో నిందితుడు భరత్‌కుమార్ తిరుగుతున్నట్టు వచ్చిన సమాచారంతో బుధవారం అతడిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా.. దొంగతనాలు బయటపడ్డాయి. బైకులు అపహరించిన కేసుల్లో భరత్‌కుమార్‌ను.. అతడి నుంచి బైకులు కొనుగోలు చేసిన చిన్నయ్యను పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. నిందితుల నుంచి 18 బైకులను స్వాధీనం చేసుకోవడంతో పాటు చిన్నయ్యకు చెందిన హెడ్‌డీఎఫ్‌సీ బ్యాంకు అకౌంట్‌లో ఉన్న రూ. 22, 205 వేల నగదును కూడా సీజ్ చేశారు. ఈ సమావేశంలో ఎల్బీనగర్ ఇన్‌స్పెక్టర్ రామాంజనేయులు, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్, డీఎస్ఐ నరేందర్ పాల్గొన్నారు.

ప్రణీత్‌రావు కస్టడీ పిటిషన్‌పై ముగిసిన వాదనలు

నాంపల్లి కోర్టులు, మార్చి 27 (నమస్తే తెలంగాణ): స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబీ) మాజీ డీఎస్పీ దుగ్యాల ప్రణీత్‌రావుతోపాటు మాజీ ఏఎస్పీలు నాయిని భుజంగరావు, మేకల తిరుపతన్నను సైతం ఐదు రోజుల కస్టడీకి ఇవ్వాలని కోరుతూ ఏసీపీ వెంకటగిరి సమక్షంలో దాఖలు చేసిన పిటిషన్‌పై బుధవారం సుదీర్ఘ వాదనలు ముగిశాయి. గతంలో 7 రోజుల కస్టడీకి అప్పగించడం జరిగిందని, కస్టడీ సమయంలో అన్ని విషయాలు సేకరించినప్పటికీ, రాజకీయ కుట్రలో భాగంగా రెండోసారి 5 రోజుల కస్టడీకి ఇవ్వాలని కోరడం అప్రస్తుతమని నిందితుల తరపు న్యాయవాది అభ్యంతరం వ్యక్తం చేశారు. అధికారులు జప్తు చేసుకున్న ల్యాప్‌టాప్‌ను కోర్టుకు సమర్పించలేదని, సమాచారాన్ని గోప్యంగా దాచడం చట్టవిరుద్ధమన్నారు. తొలుత పబ్లిక్ ప్రాసిక్యూటర్లు వాదిస్తూ.. ముగ్గురి సమక్షంలో పూర్తిస్థాయి సమాచారాన్ని సేకరించాల్సి ఉన్నదని, భుజంగరావు, తిరుపతన్నలు ప్రణీత్‌రావుకు సహకరించినట్టు ప్రాథమిక విచారణలో అధికారులు గుర్తించారని కోర్టుకు తెలిపారు. 3 హార్డ్‌డిస్క్‌లు, 8 పెన్‌డ్రైవ్‌లు, 17 కంప్యూటర్లు, ఒక ల్యాప్‌టాప్‌ను ఫోన్‌ట్యాపింగ్ ప్రక్రియకు వినియోగించారని, వాటితోపాటు ఇతర సామగ్రిని ప్రణీత్‌రావు సమక్షంలో (అల్యూమినియం పౌడర్‌తోపాటు కట్టింగ్ పరికరాన్ని) జప్తు చేసినట్టు పిటిషన్‌లో పేర్కొన్నట్టు పీపీ వివరించారు. హార్డ్‌డిస్క్‌లు, కంప్యూటర్లు, పత్రాలు ధ్వంసం చేశారని ఆయన తెలిపి, వాటి శకలాలు కూడా అధికారులు సేకరించారని, వీటిపై ముగ్గురి నుంచి సమాచారాన్ని సేకరించాల్సి ఉన్నదని పీపీ తెలిపారు.

పోరాటం ఆగదు

ఖైరతాబాద్/వ్యవసాయ యూనివర్సిటీ, మార్చి 27: వ్యవసాయ రంగంలో ఆవిష్కరణలకు నిలయంగా ఉన్న రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో హైకోర్టు భవనం నిర్మించడం బాధాకరమని ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి చింతకాయల ఝాన్సీ అన్నారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. వ్యవసాయాభివృద్ధికి కీలకంగా ఉన్న విశ్వవిద్యాలయాన్ని నిర్వీర్యం చేయాలనుకోవడం తగదన్నారు. ఈ సమావేశంలో ఏబీవీపీ విశ్వవిద్యాలయాల కన్వీనర్ జీవన్, రాష్ట్ర సహాయ కార్యదర్శులు శ్రీనాథ్, పృథ్వీ, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.



హైకోర్టు భవన నిర్మాణ శంకుస్థాపన నేపథ్యంలో రాజేంద్రనగర్ విశ్వవిద్యాలయంలో పోలీసులు ఏర్పాటు చేసిన బందోబస్తు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PACKERS & MOVERS

★ **Sri Sai Packers & Movers Local and all over India**, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-328107

PEST CONTROL

★ **చెదలు, బొద్దింకలు నివారణ.** న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-319766

GOLD FINANCE

★ **మీ బంగారం బ్యాంకుల్లోగానీ,** మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-319987

TOURS & TRAVELS

★ **18/05 - 8 జ్యోతిర్లింగాలు, 4 ద్వారకలు, సముద్రంలో శివలింగాలు** 13 రో||, 22 యా||; ★08/06 - రామేశ్వరం, అరుణాచలం 22 యా||, 10 రో||; ★26/06 - ఢిల్లీ, హరిద్వార్, బద్రీ, కేదార్ 14 రో||; ★07/09 - కాశీ, నేపాల్, ముక్తినాథ్; ★25/01/2025 - గిరిజాదేవి, కలకత్తా, గంగాసాగర్, గౌహతి కామాఖ్య. భాస్కరరావు, 9848486847. NT-319796

MEANS OLD AGE HOME

★ **వృద్ధులు & భార్యాభర్తలు A/C & N/C అటాచ్డ్** బాత్‌రూమ్, మేడిపల్లి/ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు. ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి మరియు 24/7 మెడికల్ సర్వీస్. ఫోన్: 7981467036, 9391039990, 9515474083. NT-311865

LEASE

★ **G+3 (8000 Sft.) Commercial Building for** Lease for Colleges and Coaching Centers (Existing College Running), Nagarjuna Nagar, Kamma Sangham Road, Ameerpet-73. Contact: 9866079219. NT-319780

PLOT FOR SALE

★ **బీబీనగర్ to అనంతారం, కీసర & ECIL** 100 ఫీట్ రోడ్‌కు LRSతో రెసిడెన్షియల్ ప్లాట్లు నియర్ AIIMS & RRR గ|| కే|| 4,000/- మాత్రమే. స్వా||రి||: 9032677876. NT-320389

★ **హైదరాబాద్‌కు అతి చేరువలో శరవేగంగా** అభివృద్ధి చెందుతున్న NH-65, విజయవాడ హైవేకి ఆనుకొని 50 Acres HMDA & RERA అప్రూవ్డ్ మెగా వెంచర్, ఆల్ డెవలప్‌మెంట్స్, Ready to Construction, Bank Loan Available. Ph: 9059616468, L.B.Nagar to 35 Km. only Site. NT-327981

★ **GBR గ్రూప్ వారి ఇబ్రహీంపట్నం టౌన్ 100 Ft.** రోడ్ ఫేసింగ్, HMDA, RERA అప్రూవల్ కలిగిన విల్లా ఓపెన్ ప్లాట్లు కలవు. BDL, NSG, Cluster Park, BEL కంపెనీల దగ్గరలో All developmentsతో Bank Loan కలదు. Cell: 7075596445. NT-327979

PLOT FOR SALE

★ **5th ఏప్రిల్ న్యూ వెంచర్ లాంచింగ్** విజయవాడ హైవే, నార్కెట్‌పల్లి దగ్గర 4 లైన్ల రోడ్ ప్రక్కన ఆహ్లాదకరమైన వాతావరణం నందు కాంపౌండ్ వాల్, స్విమ్మింగ్ పూల్, క్లబ్‌హౌస్ సౌకర్యంతోపాటు ఎర్రచందనం & 40 రకాల పండ్లమొక్కలతో 10 గుంటల ప్లాట్లు కలవు. గజం: 2,199/- మాత్రమే. సంప్ర: 9666695886. NT-327973

★ **వరంగల్ హైవే కేవలం 6 లక్షలకే 121 చ||గ||లు** & చిన్న కందుకూరు DTCP వెంచర్‌లో 8,999/- @ ఆలేరు మంతానపల్లి (V) & భోనగిరి HMDA 12,999/- Sq.yd. సంప్ర: 9652804848. NT-311969

★ **షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP** లేఔట్లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 0% ఇంట్రెస్టుతో 20 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. NT-311878

యాదాద్రి To భద్రాచలం హైవే

★ **వరంగల్ హైవే భువనగిరి మండల్** HMDA లిమిట్స్‌లో గ||కే|| 4,499/- నియర్ 100 Ft. బస్ రోడ్, 16 మలబార్ మొక్కలతో, 24/7 సెక్యూరిటీ కాంపౌండ్‌వాల్, 5 గ్రా|| Gold ఫ్రీ. లి|| ఆఫర్: 7989909529. NT-320387

PLOT FOR BUY/SALE

★ **పెద్దఅంబర్‌పేట్, కోహెడ, పసుమాముల, అబ్దుల్లాపూర్‌మెట్టు,** బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య గ్రీన్‌సిటీ, మౌంట్ ఒపేర, సింగరేణి కాలనీలో ప్లాట్లు కొనబడును/అమ్మబడును. No Brokers. 9553973999/6303049720. NT-311971

FLAT FOR SALE



★ **Ready to Move: Hayathnagar Near** Vijayawada Highway Beside Bus Stop Sup. Luxurious 3BHK Flats, 2 Side 30' Rd. Ph: 9247326642 / 9849801477. NT-327956

★ **Luxury 2BHK Flats upto 1000** Sft. all Amenities. Sri Balaji Nilayam, Near Srikara Hospital, Peerzadiguda. 9848011755 / 9912211755. NT-319480

★ **Saleem Nagar Deluxe** Furnished Flat for Sale in 1st Floor also 2 Deluxe Flats in Fifth Floor. Cont: 9247531835. NT-319481

WANTED

★ **డ్రైవర్ అవసరం! హైదరాబాద్‌లో ఎవరెస్ట్** ఫ్లీట్ CNG కార్ డ్రైవ్ చేయండి మరియు నెలకు రూ. 25,000/- సంపాదించండి!! +91 9324912075కి కాల్ చేయండి. NT-00230

★ **అర్జెంటుగా (తెలుగు) మాట్లాడే టె||కాలర్;** డే||ఎం్ట్రీ; సె||గార్డ్స్ M/F స్టాఫ్ కావలెను (No Targets), స్పాట్ జాయినింగ్ (All Areas). 6309433980 / 7396900132. NT-327972

టైలర్స్ & కట్టింగ్ మాస్టర్స్

★ **యూనిఫామ్స్ స్టిచ్చింగ్ చేయుటకు అర్జెంటుగా "టైలర్స్"** మరియు "కట్టింగ్ మాస్టర్స్" కావలెను. మంచి రేటు ఇవ్వబడును. CMK యూనిఫామ్స్, న్యూ మారుతినగర్, కొత్తపేట్. ఫోన్: 9346127174, 9393109500. NT-319751

CHANGE OF NAME

★ **I, CHILUKA VIJAYA KUMAR UPDENDRA** (Old Name), H.No. 5-9-42, Kandi Guda, Yapral, Medchal. Hence Changed My Name as CHILUKA UPENDRA, S/o. Chiluka Vijay Kumar (New Name). NTZ-324539

★ **I, SANA MOIN, W/o. Fahad** Fahimuddin, R/o. H.No. 6-2-327/328, AC Guards, Khairatabad, Hyd-500 004, TS, have Changed My Minor Child's Name from DANIYAAL FAHAD FAHIM to DANIYAAL FAHAD. NT-328853

★ **I, MIDDE VENKATA SAI ANJANI** RUPA, D/o. Midde Venkata Krishna Rao, R/o. Plot No. A/220, Green Park Colony, Road No. 4, Saroornagar, R.R. district-500 035, T.S. that after Marriage My name is Changed as KALVA ANJANI RUPA, W/o. Kalva Shravan Kumar for future purpose. NT-311880

★ **I, AHMED BIN NASER LAHIJI, S/o. Naser Bin** Salam Lahiji, R/o. H.No. 18-10-38/F/15/A, Barkas, Bandlaguda, Hyderabad-500 005, Telangana. Changed My Name as AHMED BIN NASER LAHJI. NT-311816

★ **I, HALEEMA, W/o. Ahmed Bin Naser Lahji,** R/o. H.No. 18-10-38/F/15/A, Barkas, Bandlaguda, Hyderabad-500 005, Telangana. Changed My Name as HALEEMA ABDUL KHADER. NT-311816

★ **I, SARA AHMED, D/o. Ahmed Bin Naser** Lahji, R/o. H.No. 18-10-38/F/15/A, Barkas, Bandlaguda, Hyderabad-500 005, Telangana. Changed My Name as SARA AHMED LAHJI. NT-311816

★ **I, ARSHIYA AHMED, D/o. Ahmed Bin Naser** Lahji, R/o. H.No. 18-10-38/F/15/A, Barkas, Bandlaguda, Hyderabad-500 005, Telangana. Changed My Name as ARSHIYA AHMED LAHJI. NT-311816

★ **I, JUVERIA AHMED, D/o. Ahmed Bin Naser** Lahji, R/o. H.No. 18-10-38/F/15/A, Barkas, Bandlaguda, Hyderabad-500 005, Telangana. Changed My Name as JUVERIA AHMED LAHJI. NT-311816

LOST

★ **I, BOGGAVARAPU NAGARAJ KUMAR,** S/o. Boggavarapu Venkateswara Rao, R/o. 4B, Jyothi Doyen, Sri Nagar Colony, Hyderabad-500 073, Lost My Original Sale Deeds bearing Numbers 15497/06 (SRO Shamshabad) and 25120/06 (SRO Sangareddy) in My Car Hyderabad. If found, please Call me at 6309626259. NT-328854

★ **I, M.SAI PRASANNA, S/o. M.Yadagiri, Add.** H.No. 31-256, Indiranagar Colony, Subash Nagar, Alwal, Medchal-Malkajgiri Dist. I have Lost My Original Link Documents of No. 6505/2020, on shifting of My Home from Samatha Nagar to Indiranagar on 20/03/2024. If anybody found, pls. Call me: 8143874839. NT-311879

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి...
4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) | ప్రతి అదనపు లైనుకు రూ.75/-
పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

చిక్కడపల్లి, సికింద్రాబాద్	9182777202	అమీర్‌పేట్, మెహిదీపట్నం	9182777126	దిల్‌సుఖ్‌నగర్	9182777805
మల్కాజిగిరి, E.C.I.L.	9182777125	ఉప్పల్, తార్నాక	9182777806	B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్	9182777204
		L.B.నగర్, వనస్థలిపురం	9182777209	కూకట్‌పల్లి, బాలానగర్	9182777205

PUBLIC NOTICE

The General Public is hereby informed that my client, M/s. Rubrick Constructions Private Limited, CIN - U70102TG2008PTC059346, a company registered under the Companies Act, 1956 having its registered office at Pardha's Picassa, 5th Floor, Plot No. 7 & 8, Durgam Cheruvu Road, Madhapur, Hyderabad -500081, who's Managing Director, Mr. D. Krishna Rao (holding on behalf of the Company) had lost the original property Link document bearing No. 2536 of 2014 dated 22-08-2014, duly registered before Joint Sub Registrar of Assurances – Maheswaram, which is pertaining to the 1/3rd Undivided share in the Agriculture Land i.e., admeasuring Ac.0-26.667 Gts. or equivalent to 66.667 Cts. from out of Ac.002-00 Gts. covered by Sy. Nos. 46, 47, 48 & 53 (situated in one and the same boundaries) of Mankhal Revenue (V) & GP, Maheswaram (M) Rangareddy (D), bounded by North: Land of Sy. No. 44 of K. Nardimha Reddy, South : Land in Sy. No. 59 & 54 belongs to Landowners, East: Land in Sy. Nos. 47, 46 & 52 and 30 Ft. Existing Road in Sy. Nos. 48,49, 51 & 52, West: Land belongs to Landowners in Sy. No. 61 which belongs to Vendor / Landowner of my Client, while he was traveling on 20th March 2024 from Kompally to Madhapur. Upon reaching his office, he realised that the said document is missing.

If any person/s finds the said property link document bearing No. 2536 of 2014 dated 22-08-2014, duly registered before Joint Sub Registrar of Assurances- Maheswaram, the same may be handed over to the undersigned as a law abiding citizen. Further the above said original document shall not be abused or mis-used or otherwise utilized by unauthorized person. If any unautho-rized person makes misuse of it, the same shall not bind my Client. Hence, this Public notice.

P. PAVAN KUMAR RAO,
For M/s SR Legal Partners,
Advocates & Legal Consultants
4th Floor, Park View Edifice, Nandagiri Hills, Road No.1, Jubilee Hills, Hyderabad-500033, +91-40-48910484, pavanrao@srlegal.in

PUBLIC NOTICE

The General Public is hereby informed that my client, M/s. Rubrick Constructions Private Limited, CIN - U70102TG2008PTC059346, a company registered under the Companies Act, 1956 having its registered office at Pardha's Picassa, 5th Floor, Plot No. 7 & 8, Durgam Cheruvu Road, Madhapur, Hyderabad -500081, who's Managing Director, Mr. D. Krishna Rao (holding on behalf of the Company) had lost the original property Link document bearing No. 2888 of 2022 dated 02-02-2022, duly registered before Sub Registrar of Assurances- Maheswaram, which is pertaining to the undivided share in Non-agricultural land/ Open Land admeasuring area 2600 Square Yards or equivalent to 2173.6 Sq. Mtrs., in Part of Survey Nos. 45, 46, 47 and 48, Situated at Mankhal Revenue Village under Thukkuguda Municipality, Maheshwaram Mandal, Ranga Reddy District, bounded by North: Land in Sy. No. 44, South : 30'-0" Wide Road, East: 120'-0" Wide Road, West: Land in Sy. No. 53 and Others, which belongs to Vendor / Landowner of my Client, while he was traveling on 20th March 2024 from Kompally to Madhapur. Upon reaching his office, he realised that the said document is missing.

If any person/s finds the said property link document bearing No. 2888 of 2022 dated 02-02-2022, duly registered before Sub Registrar of Assurances- Maheswaram, the same may be handed over to the undersigned as a law abiding citizen. Further the above said original document shall not be abused or mis-used or otherwise utilized by unauthorized person. If any unautho-rized person makes misuse of it, the same shall not bind my Client. Hence, this Public notice.

P. PAVAN KUMAR RAO,
For M/s SR Legal Partners,
Advocates & Legal Consultants
4th Floor, Park View Edifice, Nandagiri Hills, Road No.1, Jubilee Hills, Hyderabad-500033, +91-40-48910484, pavanrao@srlegal.in